

అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండో రోజు జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశానికి హాజరైన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకాశం జిల్లాలలో 15 శాతం ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా జిల్లా ప్రగతి ప్రణాళికలను ఈ సమావేశంలో వివరించారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల




# నాడు వెలవెల.. నేడు కళకళ

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వ హయాంలో నిధుల మంజూరు లేక వెలవెలబోయిన బీసీ కార్పొరేషన్ నేడు రుణ మంజూరులో ముందంజలో ఉంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. లక్ష్యాలకు అనుగుణంగా నిధులు కేటాయింపులు చేస్తుంది. బీసీ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అగ్రవర్ణ పేదలతో పాటు బీసీ కేటగిరిలో ఉన్న కులాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించేలా రుణ కల్పన దిశగా అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో ఈ ఏడాది బీసీ కార్పొరేషన్‌కు ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయింపులు చేసింది. అంతే కాకుండా మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తూ టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తుంది. మినీ పాల డెయిరీలు, స్వయంగా ఉపాధి యూనిట్లుపై కసరత్తు చేస్తుంది. ప్రస్తుతం బీసీ కార్పొరేషన్‌లో సబ్సిడీ రుణాలు, అందిస్తున్న ఆదరణ పనిముట్లను పరిశీలిస్తే... బీసీ కార్పొరేషన్ ద్వారా 2069 మందికి రూ.102 కోట్లు రుణాలు మంజూరు. ఆదరణ స్కీం కింద పనిముట్లు నిమిత్తం 15 వేల మందికి వృత్తి పనిముట్లు పంపిణీ. 5323 మంది మహిళలకు ఉచిత టైలరింగ్‌లో శిక్షణకు గ్రీన్ సిగ్నెల్. ప్రకాశం జిల్లాలో 24 కొత్త జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. మినీ పాల డైయిరీలు, స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.



### బీసీ రుణాలతో ఆర్థిక ఎదుగుదల: ఈడి ఎం.వెంకటేశ్వరరావు

అన్నీ కులాల్లో పేదలను ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అనేక రుణ సదుపాయాలు కల్పిస్తున్నాయని బీసీ కార్పొరేషన్ ఈడి ఎం. వెంకటేశ్వరరావు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కార్పొరేషన్ ద్వారా అందిపుచ్చుకునే రుణాలతో పాటు వృత్తి పనిముట్లు పొందాలని సూచించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాను అధిగమించేలా అన్ని కార్యక్రమాలు చేస్తున్నట్లు బిసి కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

- బీసీ కార్పొరేషన్‌లో సబ్సిడీ రుణ అవకాశాలు
- జగన్ పాలనలో నిర్వీర్యం
- నేడు కార్పొరేషన్ ద్వారా చేతి వృత్తిదారులకు ఆర్థిక చేయూత
- వృత్తి పనిముట్లు, మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ
- మళ్లీ ఆచరణలోకి 'ఆదరణ - 3' పథకం
- జిల్లాలో 24 జనరిక్ మందుల దుకాణాల మంజూరు
- మినీ పాల డెయిరీలు, స్వయం ఉపాధి యూనిట్లపై కసరత్తు
- బీసీ కార్పొరేషన్ ఈడి ఎం.వెంకటేశ్వరరావు

# అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

- నేడు ఎంపిపి, వైఎస్ ఎంపిపి, ఉప సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు
- ఎన్నికలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు
- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రశాంతంగా, సజావుగా ఎన్నికలు జరిగేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియజేశారు. జిల్లాలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్టెడ్ మెంబర్, ఉపసర్పంచ్ స్థానాలకు నేడు గురువారం జరుగనున్న ఎన్నికల్లో గొడవలు అల్లర్లు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. జిల్లాలో 2 ఎంపీపీలు, 1 వైస్ ఎంపీపీ, 1 కో ఆప్టెడ్ మెంబర్, 4 ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిమిత్తం మార్కాపురం ఎంపిపి - మార్కాపురం సీఐ, త్రిపురాంతకం ఎంపిపి దర్శి డిఎస్పీ, వైస్ ఎంపీపీ పుల్లల చెరువు, కో ఆప్టెడ్ మెంబర్ లకు మార్కాపురం డిఎస్పీను, ఉపసర్పంచ్‌లకు స్టేషన్ ఎస్సైలను ఇంచార్జి నియమించారు. ఈ ఎన్నికల సమయంలో 30 యాక్ట్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ అమలు పరచడం జరుగుతుందన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాల ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు


మిగతా 3లో


# కార్యకర్తల త్యాగాలు మరువలేనివి

### తెలుగు తమ్ముళ్లకు అండగా ఉంటా - అభివృద్ధికి పాటు పడతా: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి కార్యకర్తలు త్యాగాలు మరువలేనివని, కార్యకర్తలకు ఎల్ల వేళలా సహాయ సహకారాలు అందిస్తానని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణ, మండల టిడిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి నినాదంతో ముందుకు వెళుతున్నారో, దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు శక్తివంచన లేకుండా తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఓడిన చోటే గెలిచి చూపించాలన్న యువ నేత, ఐటి మంత్రి నారా



లోకేష్‌ని స్ఫూర్తిగా తీసుకొని దర్శిలో తెదేపా జెండాను ఎగరవేస్తానని వెల్లడించారు. పది నెలలుగా ఇక్కడి ప్రజల మనస్సులు తెలుసుకున్నానని, కార్యకర్తల శ్రమ చూశానని, కార్యకర్తలు పడుతున్న తపనను గుర్తించానని తెలిపారు. పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా ప్రతి కార్యకర్తకు న్యాయం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి


మిగతా 3లో




# ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు పెంపుపై చర్యలేవి: ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు పెంపుదలకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో గత అయిదేళ్లలో భూమి, నీటిలో వేసిన ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు, నిర్వహణకు నిర్మాణానికి నిధుల మంజూరు, అనుసంధానించబడిన గ్రామ పంచాయితీలు, నిర్మాణంలో నైపుణ్య శిక్షణల గురించి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరణ ఇచ్చారు. 2019-20 నుండి 2023-24 వరకు 'భారత్ నెట్ ప్రాజెక్టు' కింద దేశంలో 3,65,085 కి.మీ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు నిర్మించగా, ఆంధ్రప్రదేశ్‌లో 55,245 కి.మీ, ప్రకాశంలో 5,481 కి.మీ నిర్మించడం జరిగిందని, రాష్ట్రంలో రూ. 1,379 కోట్లు లైన్ల నిర్మాణానికి వినియోగించినట్టు తెలిపారు. 28-02-2025 నాటికి దేశంలో 'భారత నెట్ ప్రాజెక్టు' కింద 2,09,291 గ్రామ పంచాయితీలు ఆప్టికల్ ఫైబర్ సేవలు అందించుటకు సిద్ధం చేయగా, ఆంధ్రప్రదేశ్‌లో 13,035, ప్రకాశంలో 1,034 సిద్ధం చేసినట్టు తెలిపారు.



## కూరగాయల పెంపకంపై శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్ : కూరగాయల పెంపకం చాలా సులువైన కళ ఇంటి ఆవరణలోనే కొద్ది ప్రదేశంలోనే కూరగాయల పెంపకాన్ని చేపట్టి ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.పి. ప్రసూన రాణి అన్నారు. వ్యవసాయ కళాశాలలో ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడిన కూరగాయల నారు పెంపకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ తక్కువ శ్రమతోనే ఎక్కువ ఆనందాన్ని పొందేందుకు దోహదపడే ఈ పెంపకాన్ని మహిళలు చేపడితే అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉద్యాన విభాగ అధిపతి డా.వి.శ్రీలత నారు పెంపకంలో తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విస్తరణ విభాగ అధిపతి డా.యం.సురేష్ కుమార్ అధిక దిగుబడులను పొందే విధానంలోని మెళకువలను వివరించారు.విభాగ సహ అధ్యాపకురాలు డా.యన్.రత్నకుమారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా.కె.సుశీల, డా.జి.స్నేహలీల, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు 313 మంది హాజరు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా ఉన్నత పాఠశాలల్లో బుధవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 324 మంది విద్యార్థులకు 313 మంది హాజరుకాగా 15 మంది విద్యార్థులు గైర్హాజర య్యారని ఎంఈఓ పులి లాజరు చెప్పారు. ధూళిపూడి టిబి హైస్కూలులో 48 మంది విద్యార్థులకు 44 మంది హాజరుకాగా నలుగురు గైర్హాజరయ్యారన్నారు. ఉల్లిపాలెం జడ్‌పి హైస్కూలు 146 మంది విద్యార్థుల కు 144 మంది హాజరుకాగా ఇద్దరు, గతంలో ఫెయిల్ అయిన ఒక్క విద్యార్థి గైర్హాజరయ్యా రన్నారు. ముత్తుపల్లి జడ్‌పి హైస్కూలు 130 మంది విద్యార్థులకు 125 మంది హాజరుకాగా 5 గురుతోపాటు గతంలో ఫెయిల్ అయిన ముగ్గురు గైర్హాజరైనట్లు ఎంఈఓ లాజరు చెప్పారు.

## మండల విద్యాశాఖాధికారి-2గా నాగభూషణ్‌రెడ్డి నియామకం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఇటీవల గిద్దలూరు మండలంలో జింక వెంక టేశ్వర్లు పదవీ విరమణ ద్వారా ఏర్పడిన మండల విద్యాధికారి-2 ఖాళీలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న పోలా నాగభూషణ్ రెడ్డిని నియమిస్తూ గుంటూరు ఆర్జెడి ఉత్తర్వులు జారీ చేశారు. గిద్దలూరు మండల విద్యాధికారి-2గా పోలా నాగభూషణ్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

## 29న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29 న కనిగిరి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జె.రవితేజ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో డైకిన్, ఫ్లిప్ కార్ట్ కంపెనీలు పాల్గొంటాయని చెప్పారు. కనిగిరి నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలోని 19 సంవత్సరములు నుంచి 27 సంవత్సరములు మధ్యగల ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. పూర్తి వివరములకు ఆర్ బెనర్జీ బాబు (స్కిల్ హబ్ కోఆర్డినేటర్) 8008822821 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం: శివప్రసాద్



రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం టీడీపి కార్యాలయంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 3,98,669 రూపాయల చెక్కులను బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. నిజాంపట్నం మండలం పలపట్ల గ్రామానికి చెందిన కరీముల్లా బేగ్ కు రూ .1,02,143, దిండి గ్రామానికి చెందిన మోర్ల లావణ్య కు రూ .87,227 రేపల్లె మండలం రాజుకాల్వ గ్రామానికి చెందిన కొక్కిలగడ్డ హర్షిత కు రూ.80,600 పట్టణంలోని 15వ వార్డు కు చెందిన గడ్డిపాటి శ్రీనివాసుకు రూ. 68,147, పట్టణంలోని10వ వార్డుకు చెందిన బొల్లిశెట్టి నాగవెంకట రుక్మిణికుమార్ కు రూ.60,552, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యంపాలైతే, కుటుంబం మొత్తం కలత చెందుతుందని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్నికల సందర్భంగా ప్రతి కుటుంబానికి పెద్దకొడుకు గా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటూ అనారోగ్యానికి గురైన కుటుంబాల బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై రైతులకు శిక్షణ



బాపట్ల మేజర్ న్యూస్: వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అనుసంధానాలపై రైతు శిక్షణ కార్యక్రమంలో వరి మాగాణిలో కోత అనంతరం పండించిన స్థానిక రకమైన కాడి పెసరకు కనీస మద్దతు ధర క్వింటాకు రు. 8682 లుకు చెల్లించి కొనుగోలు చేయుట ప్రారంభించబడిందని చెరుకుపల్లి మండలం వ్యవసాయ అధికారి టి. బాలాజి గంగాధర్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం, ఏపీ మార్క్ ఫెడ్, నా ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అనుసంధానాలపై రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో పెసర మార్కెట్ ధర క్వింటాకు రు.6000 నుండి రు.7000 వరకు మాత్రమే ఉందని, ఈ తరుణంలో రైతులను ఆదుకొనేందుకు స్థానిక మార్కెఫెడ్ మార్పుల నందు మరింత ఎక్కువ ధరతో కొనుగోలు చేయడం జరుగుతు ందన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కళాశాల ఆర్థిక విభాగ ప్రొఫెసర్లు డా.కె.యస్.ఆర్. పాల్, డా.యస్.హైమ జ్యోతి, డా.కె.సుశీల, డా.వి.సీతా రాంబాబు, పి.హెచ్.డి., పి.జి. విద్యార్థులు, పొన్నపల్లి, గూడవల్లి, నడింపల్లి, బాపట్ల, పందిళ్లపల్లి రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రజలను భ్రమలో ఉంచి పాలన చేస్తున్నారు: అశోక్‌బాబు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన ప్రజలను భ్రమల్లో పెడుతూ సుపరిపాలన అంటూ డాంబికాలు ప్రదర్శిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు విమర్శించారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అవినీతి అక్రమాలు పెట్రేగిపోతున్నాయన్నారు. ప్రజలకు ఉచిత ఇసుక నిస్సామంటూ డాంబికాలు చెప్పిన చంద్రబాబు నాయుడు అక్రమంగా తరలి వెళ్తున్న ఇసుక గురించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ కూటమి నేతలే అక్రమ ఇసుక దందాలకు పాల్పడుతున్నారని అశోక్ బాబు ఆరోపించారు.కృష్ణానది తీర ప్రాంతం నుంచి అక్రమంగా వందల లారీలలో రాత్రివేళ తెలంగాణాకు ఇసుక తరలిస్తున్నారని విమర్శిం చారు.ప్రశ్నిస్తున్న వారిని బెదిరిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని కూటమినేత నేతల అక్రమాలకు అడ్డుకట్ట వేయలేక చంద్రబాబు నాయుడు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ సుపరిపాలన అంటూ డాంబి కాలు ప్రదర్శిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తల్లికి వందనం, ఆడబిడ్డలకు రూ 1500 లు,పథకాలను తక్షణం అమలు చేయాలని అశోక్ బాబు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ అక్రమాలను అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని అశోక్ బాబు హెచ్చరించారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వాటర్ బెల్స్ ప్రోగ్రాం

అద్దంకి, మేజర్‌న్యూస్: అన్ని ప్రభుత్వ ప్రైవేటు పఠశాలల్లో వాటర్ బెల్స్ కార్యక్రమాన్ని అమలు జరపాలని చీరాల డిప్యూటీ డిఈవో గంగాధర్ రావు అన్నారు. తిమ్మాయపాలెం, కాకాని పాలెం జిల్లా పరిషత్ పాఠశాలల వద్ద జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం గురువారం నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వాటర్ బెల్స్ ప్రోగ్రాం అమలు జరపాలన్నారు. విద్యార్థులు డిహైడ్రేషన్ బారిన పడకుండా ఉండుటకు ప్రధానోపాధ్యాయులు ఉదయం 10 గంటలకు ఒకసారి 11 గంటలకు ఒకసారి మరియు 12 గంటలకు ఒకసారి చొప్పున మొత్తం మూడుసార్లు విద్యార్థులకు మంచినీరు తాగుటకు గంట కొట్టించాలన్నారు. ప్రతి విద్యార్థి మంచి నీరు త్రాగే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సరిపడా మంచినీరు అందుబాటులో ఉంచాలనీ, ఉదయం పూట పాఠశాల అసెంబ్లీలో వేసవిలో మంచినీటి ఆవశ్యకతను గురించి విద్యార్థులకు అవగాహన కలగచేయాలనీ తెలిపారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మను తక్షణమే అరెస్ట్ చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జస్టిస్ యశ్వంత్ వర్మ ను తక్షణమే అరెస్ట్ చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ప్రధాని నరేంద్ర మోడీ,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెల్పూరి శ్రీనివాసరావు లేఖ వ్రాసారు.గురువారం భట్టిప్రోలు లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు దొరికిన నేపథ్యంలో,ఆయనను తక్షణమే అరెస్ట్ చేసి,దేశ న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడాలని కోరుతూ లేఖ వ్రాశానన్నారు. న్యాయస్థానాల్లో అవినీతి పెరిగిపోత ున్నదని,ఈధోరణి వల్ల సామాన్య పౌరులకు న్యాయం దూరమవుతోందని వెల్పూరి ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ అవినీతి కేసుల్లో 11 సంవత్సరాలుగా విచారణ జరుపుతూనే బెయిల్ మంజూరు చేయడం దేశ న్యాయవ్యవస్థకు అవమానకరమని విమర్శించారు. జగన్ కేసులను విచారించిన న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు ఒక న్యాయం-అప్పటి ముఖ్యమంత్రి జగన్‌కు మరో న్యాయం అనేది రాజ్యాంగబద్ధమా?అని ప్రశ్నించారు. దేశ న్యాయవ్యవస్థను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని,జస్టిస్ యశ్వంత్ వర్మ పై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నిజాం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడును అమరావతి రాష్ట్ర సచివాలయం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామం తెదేపా నాయకులు నిజాం అరాఫత్ తదితరులు.

## నేడు భట్టిప్రోలు మండల ప్రజాపరిషత్ కోఆప్టెడ్ మెంబర్ ఎన్నిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ నందు కోఆప్టెడ్ మెంబర్ ఖాళీ స్థానమునకు గురువారం అనగా మార్చి 27వ తేదీ పరోక్ష పద్ధతిలో ఎన్నిక నిర్వహించబడుతుందని యం పిడిఓ. యస్ వెంకటరమణ బుధవారం తెలిపారు.ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి.వేణుగోపాల్ ప్రిసైడింగ్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారన్నారు.

## రేపు నగరం కళాశాలలో మెగా జాబ్‌మేళా

నగరం, మేజర్‌న్యూస్ : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 16 మల్టీ నేషనల్ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రేపు అనగా ఈ నెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఇందులో హెటిరో, జెన్‌పాక్ట్, మెడ్‌ప్లస్ తదితర 16 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరౌతారన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, బీటెక్, ఏదేని డిగ్రీ, పిజి విభాగాలకు చెందిన 18-35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని హరికృష్ణ కోరారు.

## మసీదులకు వైసిపి నాయకులు స్వీట్లు పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: రంజాన్ పండుగను పురస్కరించుకొని బుధవారం రేపల్లె పట్టణంలోని అన్ని మసీదులకు స్వీట్లు పంపిణీ చేశారు. రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షురాలు నసీరున్నిసా బేగ్,డాక్టర్ అతిక్ సౌజన్యంతో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు చెప్పి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు చదలవాడ శ్రీనివాసరావు , జిల్లా అధికార ప్రతినిధి కర్రీ వెంకట కృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ కర్రేటి శేషగిరిరావు, పెట్టెం శ్రీనివాసరావు, చిమటా బాలాజీ, చిత్రాల ఓబెద్, కర్రా రత్నాకర్, నీలా నాంచారయ్య, రేపల్లె పట్టణ ముస్లిం నాయకులు అబ్దుల్ ఖుర్దుస్, లియాకత్ భాషా, గౌస్, భాషా, బాజీ , ఫణి, శేషు, శివ, పంతగాని రమేష్, శ్రీనివాస్, రేపల్లె పట్టణ వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పట్టణంలో ఉన్న అన్ని మసీదులకు స్వీట్లు పంచి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.






## కార్యకర్తల త్యాగాలు మరువలేనివి

**మొదటి పేజీ తరువాయి** చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందేందుకు కార్యకర్తలందరూ కలసికట్టుగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. గడిచిన ఎన్నికల్లో వైకాపా అక్రమాలు, దౌర్జన్యాలను ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తల శ్రమను, ధైర్యాన్ని మర్చిపోనని అన్నారు. పదవులలో అందరికీ ఒకేసారి అవకాశాలు రాకపోవచ్చని, ఏ ఒక్కరికి అన్యాయం జరగదని చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, డీసీ అధ్యక్షులు ఎలుగొండారెడ్డి, గొర్రె సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు, క్లస్టర్లు రూపీనేని రామారావు, నానబాల అంకయ్య, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జ్‌లు, రాష్ట్రా మహిళా కమిటీ సభ్యులు శోభారాణి, నాగమణి, సానే సుబ్బయ్య, మండల నాయకులు టౌన్ పార్టీ అధ్యక్షుడు వాసు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పుల్లల చెరువు చిన్నా, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి** జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత, బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వర్తించాలని పోలీస్ సిబ్బందికి ఎసీ తెలియచేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బందితో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తుంటారని, ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన ఇంచార్జి అధికారులకు, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100/112కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో 2 ఎంపీపీలు, 1 వైస్ ఎంపీపీ, 1 కో ఆప్టెడ్ మెంబర్, 4 ఉప సర్పంచ్ స్థానాలు మిట్టపాలెం గ్రామం, త్రిపురాంతకం మండలం, ఆలకూరపాడు గ్రామం, టంగుటూరు మండలం, తురిమెళ్ల గ్రామం, కంభం మండలం, పెరిదేపి గ్రామం, కొండేపి మండలాలకు ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు.

## అచ్చెన్నాయుడుకు ఎల్లయ్య జన్మదిన శుభాకాంక్షలు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరపు అచ్చంనాయుడుకు దర్శి నియో జకవర్గం టిడిపి రజక సాధికార కమిటీ కన్వీనర్ పూరి మెట్ల ఎల్లయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. మంగళగిరిలోని టిడిపి స్టేట్ ఆఫీస్ తెలుగు దేశం పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడుకి హృదయ పూర్వకజన్మదిన శుభాకాంక్షల యల్లయ్య తెలిపారు. మంత్రిని శాలువా పూలమాలతో సన్మానించారు.

# 'రీ సర్వే' ప్రక్రియ పటిష్టంగా జరిగేలా చూడాలి

### తహసీల్దార్లు, మండల సర్వేయర్లు బాధ్యతగా పని చేయాలి

### జేసి ఆర్.గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలక్రిష్ణ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోనే పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే, పిజిఆర్ఎస్, పలు రెవెన్యూ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్లతో జిల్లాలోని తహసీల్దార్లతో, జిల్లాలోని ఆర్ఎస్‌డిటిలు, మండల సర్వేయర్లకు, డిప్యూటీ తహసీల్దార్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా తహసీల్దార్లు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. రీ సర్వే కార్యక్రమం పటిష్టంగా జరిగితే భూ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. మండల సర్వేయర్లు, గ్రామ సర్వేలుహద్దుల గుర్తింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూ యజమానికి ముందుగా రీ సర్వే గురించి తెలియజేయాలని సూచించారు. సర్వేలో తప్పులు లేకుండా అలాంటి పరిస్థితి రాకుండా ప్రస్తుత సర్వేలో ఉండొద్దని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను ఇచ్చింది దానిని కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహించే ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద





జిల్లాలోని 38 మండలాలలో 38 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసుకుని సర్వేను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో రీ సర్వేపై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామ సరిహద్దులను గుర్తించి గ్రామంలోనీ అన్ని ప్రభుత్వ భూములను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఇచ్చిన ఎస్ఓపిని తూచా తప్పకుండా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఆ సమస్యను పరిశీలించి, పిటిషనదారుడుతో మర్యాదపూర్వకంగా మాట్లాడి మీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మీ పిటిషన్ తిరస్కరించుచున్నామని కారణాలు తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ అధికారి గౌస్ బాషా, జిల్లాలోని ఎమ్మార్వోలు, మండల సర్వేర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం మూడోరోజు దివ్యాంగులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించడం జరిగిందని ఒంగోలు ప్రాజెక్టు సిడిపిఓ కెవి ఫణిరాజ కుమారి అన్నారు. నగర పరిధిలోని పేర్లమెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒంగోలు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు కేంద్రాలలో తీసుకోవలసిన మెలకువలతో పాటుగా తల్లులకు బాలింతలకు గర్భవతులకు చిన్నవాళ్లకు పౌష్టికాహారాన్ని అందించటంతో పాటుగా మెరుగైన విద్యను అందించాలని



లక్ష్యంతో ఈ శిక్షణ మూడు రోజులపాటు ఇవ్వటం జరిగిందని ఆమె తెలిపారు. దివ్యాంగుల పిల్లల కోసం అంగన్వాడీ ప్రోటోకాల్ కార్యక్రమం, చేరిక హక్కు బై సమూహ చర్చ కార్యక్రమం, సమ్మిళిత వ్యూహాలు పై చర్చించుకోవడం జరిగిందని తెలిపారు. మూడు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలు అనేక రకాల విషయాలపై శిక్షణ తీసుకోవడం జరిగిందని ఈ శిక్షణ తీసుకొని అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు వారి యొక్క కేంద్రాలలో పిల్లలకు తల్లులకు గర్భవతులకు బాలింతలకు మంచి పోషక విలువలతో కలిగినటువంటి ఆహారాన్ని అందించడంతో పాటుగా విద్యపై అవగాహన కలిగించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అమూల్య, సూపర్వైజర్లు జి.రమాదేవి, ఎం.అనురాధ, కే.ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## హాజీపురంలో 'పొలంబడి'

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్ : పొలంబడిలో పరీక్షల నిమిత్తం విత్తన సేకరణ హజీపురం గ్రామంలో నిర్వహిస్తున్న మేలైన సాగు పద్ధతులలో నిర్వహిస్తున్న పోలంబడి క్షేత్రాలలో ఎంపిక చేసిన రైతుల పొలాలలో రసాయనిక మందుల అవశేషాలు పరీక్షల నిమిత్తం విత్తనాల సేకరణ కోసం కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు రమణ మరియు మండల వ్యవసాయధికారి వి. రమణ పొలాల్లో పర్యటించారు. కూటాగుండ్ల గ్రామంలో నిర్వహించిన పొలంపిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఏడిఏఈ వి. రమణ మాట్లాడుతూ రైతుల గుర్తింపు సంఖ్య నమోదుకు ఇప్పుడు అసైన్మెంట్ పొలముకలిగిన రైతులు కూడా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాప్ పొలం బడి పరిశీలకుడు శ్రీహరి ప్రసాద్, ఇంటర్నల్ ఆడిటర్ చిరంజీవి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు భారతి, అక్రమ్ పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యులు ఎన్నిక సందర్భంగా 144 సెక్షన్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎంపీడీవో కార్యా లయంలో కోఆప్షన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆ కార్యాలయ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్‌ను అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు యర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ తమ ప్రతినిధులను ఎన్నుకోవడానికి అవకా శాన్ని కల్పి స్తుందన్నారు. స్వేచ్ఛగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహి ంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. విచారణ కోసం కమిషన్ ప్రత్యేక హెల్ప్ లైన్, ఆన్లైన్ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా నందు పొలిటికల్ పార్టీల పోస్టులు పెట్టడం కానీ ప్రోత్సహించటం వంటివి చేసిన చో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కుంటలో పడి యువకుడి మృతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తమ్మలూరుకు చెందిన యువకుడు కుంటలో పడి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఆ గ్రామ నికి చెందిన మీనిగ చిన్న బాబు (18)చిలకలేరు వాగు లో చేపలు పట్టడానికి వెళ్ళాడు. ఆ క్రమంలో కుంటలో పడి మృతి చెందాడు. దీనితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణంలోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే,వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ఇఫ్తార్ విందు వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి, బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాయకులు,కార్యకర్తలు ముస్లిం సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ శిలా మండపానికి రూ.8 లక్షల విరాళం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థా నందు నూతనంగా నిర్మించునున్న ధ్వజస్తంభ రాతి శిలా మండపానికి సింగరాయకొండ మండలం కనమల్ల గ్రామానికి చెందిన కాట్రగడ్డ అనిల్ కుమార్ దంపతులు ఎనిమిది లక్షల విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడికి బుధవారం సాయంత్రం అందజేశారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి








కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం నాడు కొమరోలులోని మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అధ్యక్షత వహించారు. అనంతరం స్థానిక ఎంపీపీ కామూరి అమూల్య మండలంలోని సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళుతూ ఎమ్మెల్యే అశోక్ అన్న స్థానికుడైనందున ప్రత్యేక దృష్టి మన మండలం పైన ఉంటుంది. అనంతరం ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం కోసమని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగానే నేడు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరిస్తూ అక్కడికక్కడే స్థానిక అధికారు లను పిలిచి ఎన్ని రోజుల లోపల అర్జీని పరిష్కరిస్తారో, సదరు అర్జీదారులతో స్వయంగా నాకు ఫోన్ చేసి పరిష్కారమైన విషయాన్ని తెలియజే యాలని, అలాగే తన సోదరుడు ముత్తుముల సంజీ వరెడ్డి శాఖల వారీగా ఏ అధికారులు ఎన్ని సమస్య లను పరిష్కరించారో ఎంపీడీవోతో కలసి పర్యవేక్షిస్తా రని తెలియజేశారు. ప్రధానంగా నీటి ఎద్దడి ఉన్న బొడ్డువానిపల్లి, గుంతపల్లి, గోపానిపల్లి, ఎడమ కళ్ళు, హనుమంత రాయుని పల్లి గ్రామాలలో నీటి సమ స్యను వెంటనే పరిష్కరించే విధంగా స్థానిక పంచా యతీ కార్యదర్శులు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, అన్నీ మండల శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సై జె.నాగరాజ్ సిబ్బందితో కలిసి కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బ ందులు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజా దర్బార్ జరిగే విధంగా బందోబస్తు నిర్వహించారు.

# ఆయకట్టు చివరి ఎకరా వరకు నీరందించాలి: ఎమ్మెల్యే

అమృతలూరు (భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఆయకట్టు ప్రాంతంలోని చివరి ఎకరా వరకు సాగునీరు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వేమూరు శాసనసభ్యులు,రాష్ట్ర మాజీ మంత్రి నక్కాఆనందబాబు పేర్కొన్నారు. బుధ వారంఅమర్తలూరు మండలం కూచిపూడి లాకుల వద్ద ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో సాగునీటి శాఖ అధికారులు మరియు డ్రైనేజీ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ,టిసి సభ్యులు,రైతులతో సమీక్షా సమావేశం ను ఆనందబాబు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ కు చివరి ఎకరా వరకు నీరు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.అందుకు సంబంధించి కాలువల మీద ఏదైనా పనులు ఉంటే ఎస్టిమేషన్స్ వేసి వెంటనే పంపించాలన్నారు.ఈవేసవి



సీజన్ అయిపోయే నాటికి పనులు మొత్తం పూర్తయిపోవాలని తెలిపారు.అలాగే రైతు సోదరుల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి అధికారులతో మాట్లాడి ఆ పనులు కూడా పూర్తయ్యే విధంగా చేయాలని ఆదేశించారు.భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ పై కూలిపోయిన సర్ ప్లస్ వంతెనను త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.అద్దేపల్లి ట్యాంక్ సప్లై ఛానల్(ఏ టి ఎస్)ను ఆధునికరించాలని,2000 యకరాలు ఆయకట్టు కలిగిన ఏటి ఛానల్ హెడ్స్ స్థాయిని పెంచి గేట్ వాల్ ను పెద్దది చేయాలని భట్టిప్రోలు టిసి మెంబర్ కుంచే వెంకటేశ్వరరావు అధికారులకు,ఎమ్మెల్యే సమక్షంలో సూచించారు. పెనుమర్రు సమీపంలోని మాన్యాల మెరకకు నీరు అందే విధంగా ఆర్ అండ్ బి రోడ్డుకు తూర్పు వైపున గతంలో ఉన్న గేట్ వాల్ కు మరమ్మత్తులు చేపట్టాలన్నారు.రైతులు ఎరువులు,ధాన్యాన్ని తరలించేందుకు కాల్వకట్టలపై ఉన్న పుట్టలను తొలగించి, జంగిల్ క్లియరెన్స్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషం, డ్రైనేజీ అధికారులు,వేమూరు నియోజకవర్గం లోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు,ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్,వాటర్ యూజర్స్ అసోసియేషన్(టిసి)సభ్యులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ లక్ష్మి చొరవతో ప్రజా సమస్యల పరిష్కారం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ మంచి కార్యక్రమంనకు శ్రీకారం చుట్టి పట్టణంలోని వార్డులో రెవిన్యూ సిబ్బందితో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించటం అభినందనీయం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గతవారం రోజుల నుండి ఇంటింటికి వెళ్లి రెవిన్యూ సమస్యలపై వినుతల అందుకున్నారు. వారం రోజులు వ్యవధిలో దాదాపు 80శాతం సమస్యలు పరిష్కారాన్ని చూపి మరోసారి మన మంచి ప్రభుత్వం మనకూటమి ప్రభుత్వాన్ని ప్రజలకు ఒక సందేశం పంపారన్నారు. రెవెన్యూ సమస్యలు విద్యార్థులకు సర్టిఫికెట్లు, మున్సిపల్ కార్యాలయంలోని సమస్యలు, పలు భూ సమస్యలపై తక్షణం పరిష్కారం చూపిన డాక్టర్



లక్ష్మీని పలువురు ఈ సందర్భంగా అభినందించారు. బుధవారం జరిగిన ప్రజా దర్బారులో ఇంటింటికి వెళ్లి సమస్యలపై తీసుకున్న వెనతులపై పరిష్కారాన్ని చూపుతూ వారికి సర్టిఫికెట్లు జారీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడం నేడు ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి మార్గం చూపడం పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుంది. నేడు జరిగిన ప్రజా దర్బార్‌కు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. డాక్టర్ లక్ష్మీ స్వయంగా ఒక అవ్వను తాతను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని వారికి భరోసాని ఇచ్చారు. దర్శి మండలంలోని ప్రజా సమస్యలకు ప్రజా దర్బారు పరిష్కార వేదికగా మీ సమస్యకు నేను బాధ్యత వహిస్తానంటూ కూటమి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం ఆనందం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అభివృద్ధి దర్శిని ముందుకు తీసుకువెళదామని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ వివరించారు.

# విధ్వంసాన్ని వీడి అభివృద్ధి పట్టాలెక్కిన ఆంధ్రప్రదేశ్: వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: ఒక్క అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభినందన సమావేశంలో బాపట్ల టీడీపీ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఏదో ఒకసారి యువకుడు కదా అని అవకాశం ఇచ్చిన ఆంధ్ర ప్రజలను మోసం చేసి, రాష్ట్రాన్ని దోసుకొని విధ్వంసం సృష్టించారని అన్నారు. మంచి విజన్ ఉన్న నాయకుడైన సీఎం చంద్రబాబు అమరావతిని, పోలవరం ప్రాజెక్టులను పట్టాలెక్కించ్చారని ఆంధ్రప్రదేశ్ ను గాడిలో పెట్టారని తెలియజేశారు. తాతా జయప్రకాశ్ మాట్లాడుతూ బాపట్ల మెడికల్




కాలేజీని పూర్తి చేయటానికి మన ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అభినదించారు.బీజేపీ బాపట్ల పట్టణ అధ్యక్షులు బ్రహ్మండం బాల నారాయణ మాట్లాడుతూ బాపట్ల అభివృద్ధి కొరకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ మాట్లాడుతూ ఆలపాటికి ఓటువేసి గెలిపించిన ప్రతి ఓటరుకు ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాకు సహకరించి, అఖండ మెజార్టీతో నన్ను గెలిపించిన బాపట్ల పట్టభద్రుల ఓటరు మహాశయులకు ధన్యవాదములు తెలుపుతూ, నా గెలుపు కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్న బాపట్ల ఎమ్మెల్యే వర్మకు కృతజ్ఞతతో అభినందించి, జనసేన, బీజేపీ నాయకులకు, ప్రతి కూటమి కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. బాపట్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు తోట నారాయణ రావు, బీజేపీ నాయకులు రామరాజు, జనసేన నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్ళపాక అన్నమాచార్యుల 522వ ఆరాధన



అద్దంకి, మేజర్‌న్యూస్: పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు 522వ ఆరాదన కార్యక్రమం అద్దంకి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో గల అన్నమాచార్యుల విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వర రావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి , రిటైర్డ్ ఆర్ జే డి యు దేవ పాలన, టిటిడి ధర్మా చార్యులు పెద్దిసెట్టి వెంకటాద్రి అన్నమాచార్యులు విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా చెన్నుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తాళ్లపాక అన్నమాచార్యుల ఏడు కొండల వెంకటేశ్వర స్వామి వారిపై 32 వేల కీర్తనలు రచించారన్నారు. ఈయన కీర్తనలలో ఆధ్యాత్మిక మే కాకుండా శ్రామికులు పాడుకునే చక్కని పాట కీర్తనలు రచించారనీ అన్నారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, దేవ పాలన మాట్లాడుతూ ఇటువంటి గొప్ప వాగ్గేయకారుడి విగ్రహం అద్దంకి లో నెలకొల్పడం ఇక్కడ వున్న సంగీత కళాకారులు, కళాభిమానులు గర్వించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి మాదాల దానయ్య, పుట్టా విరాంజనేయులు, పెద్దిసెట్టి వెంకటాద్రి, రామిసెట్టి రవి, యర్రమోతు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం బుధవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొన్ని సమస్యలను అర్జీ రూపంలో ప్రజావేదిక నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి యేసు రత్నం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ పొత్తూరు సుబ్బయ్య, వేటపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు యర్ర శివనాగ మల్లేశ్వరి, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాంప్రసాద్ బిజెపి నాయకులు తడవర్తి చంద్ర ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. మొత్తం 350 అర్జీలు వచ్చాయని అందులో ఇళ్ల స్థలాలకు 200 అర్జీలు, పెన్షన్ కొరకు 100 అర్జీలు, రేషన్ కార్డ్ కొరకు 50 అర్జీలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సమత వృద్ధాశ్రమంలో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :టీం రామ్ చరణ్ ఒంగోలు సభ్యులు కళ్యాణ్ ముత్యాల, అయినాబత్తిని రాహుల్ ఆధ్వర్యంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా రెండవ రోజు బుధవారం సమత వృద్ధాశ్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు ముఖ్య అతిథులుగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 3వ డివిజన్ అధ్యక్షులు షేక్ ముంతాజ్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 47వ డివిజన్ అధ్యక్షులు నాగరాజు, 2వ అధ్యక్షులు బ్రహ్మనాయుడు, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, 16వ డివిజన్ ఉపాధ్యక్షులు కర్రీ శ్రీకాంత్, జనసేన నాయకులు తాళ్లూరి సాయి కుమార్, అవినాష్ పర్చూరి, కూటమి పక్ష నాయకులు చారి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణాభి వృద్ధికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రోనంకి గోపాల కృష్ణ అధికారులను ఆదేశించారు. బుధవారం జేసి ఛాంబర్‌లో ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ 2025- 26 వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించి బడ్జెట్‌లోని అంశంపై చర్చించి ఆమోదించారు. పలు సూచనలు, ఆదేశాలు చేశారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థలో జరుగు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి యన్ టిఆర్ స్మార్ట్ టౌన్ షిప్స్‌లు వినూత్న ఆలోచలతో కూడిన ప్రజలకు బహుళ ప్రయోజనకరంగా ఉండే పార్కులు, ప్రాజెక్టులు మొదలగు వాటిని రూపొందించి ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ వారికి సమర్పించిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ ఆధారిటీ సభ్యులు సుపరిం టెండెంట్ ఇంజినీరు, సుపరిం



టెండెంట్ ఇంజినీరు, ఒంగోలు, జిల్లా పర్యటక శాఖాధికారి, ఒంగోలు, జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్, ప్రకాశం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కాలుష్య నివారణ శాఖాధికారి, రీజనల్ డైరెక్టరు, టౌన్ ప్లానింగ్ గుంటూరు ప్రత్యేక అతిదులుగా డిపిఓ, ప్రకాశం, మున్సిపల్ కమీషనర్, ఒంగోలు నగర పాలక సంస్థ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు విద్యను అభ్యసించాలి

### శ్రీవాణినికేతన్ స్కూల్ వార్షికోత్సవంలో జనసేన నేత కంది రవిశంకర్






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యశిస్తేనే మనం అనుకున్న లక్ష్యానికి చేరుకోగలమని రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ సూచించారు. బుధవారం రాత్రి కరవదిలోని శ్రీ వాణినీకేతన్ స్కూల్ 46వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా కంది రవిశంకర్ హాజరై య్యారు. ముందుగా నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కంది రవిశంకర్ మాట్లాడారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో శ్రీవాణినికేతన్ స్కూల్ రూటే వేరుగా ఉంటుందని, మెళుకువలతో కూడిన విద్యా బోధన వారి సొంతం అన్నారు. అనంతరం కంది రవిశంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, జనసేన నాయకులు కాసాని వాసు, కొల్లా హనుమంతు రావు, మొహమ్మద్ యూనిస్, నారాయణ స్కూల్ కరస్పాండెంట్ కొల్లా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: హనుమంతునిపాడు మండల పరిధిలో గల 23 పంచాయితీలలో గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్చార్జిలు, తెలుగుదేశం కార్యకర్తల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవోత్సవ సందర్భంగా ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించవల్సిందిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి కోరారు. ప్రతి గ్రామ పంచాయతీలో దిమ్మె లేకున్నా కట్టి జండా ఎగర వెలసిందిగా సూచించారు.

## కుందేరు పూడ్చివేతలను అధికారులు అడ్డుకోవాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలరూరల్ కొందరు సలాభం కోసం పూడిచి వేస్తున్న కుందేరు కాలువ భవిష్యత్తు కాలంలో రైతులపాలిట శాపంగా మారుతుందని వైయస్సార్ సిపి చీరాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలంలోని తోటవారిపాలెం, కావూరివారిపాలెం ప్రాంతాలలో కుందేలును పూడ్చి మట్టితో బాటలు వేసుకున్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. రమణారెడ్డి మాట్లాడుతూ కుందేరును పుడ్చటం వలన వర్షాలు పడినప్పుడు నీరు కిందకి పోకుండా రైతుల పంట పొలాలు చేరి పంటలు వరదల్లో కొట్టుకుపోతాయన్నారు. వెంటనే డ్రైనేజీ అధికారులు కుందేలు అక్రమాలు తొలగించాలని డిమాండ్‌చేశారు. లేకపోతే ఆందోళన చేస్తామ్మన్నారు.

# వైభవంగా అన్నమయ్య 522వ ఆరాధనోత్సవం

- అలరించిన అన్నమయ్య సంకీర్తనా విభావరి
- అభినవ అన్నమాచార్యులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్‌కు నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: తొలి తెలుగు వాగ్గేయకారుడు పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమయ్య 522వ వర్ధంతి సభ శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలోని అన్నమయ్య విగ్రహ సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఐ.మురళీ కృష్ణ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని 32వేల సంకీర్తనలతో సేవించి తరించిన పరమభాగవత శిఖామణి అన్నమయ్య అని శ్లాఘించారు. కార్యక్రమంలో భాగంగా దేవస్థాన అర్చకులు సుధాకర్ స్వామి అధ్యర్యంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జరిగిన సంగీత విభావరిలో గాయకులు మా మూర్తి, గుర్రం కృష్ణ, బదరీ రంగనాథ్, ఆకుల శ్రీను, ఈదుల చిన్ని కృష్ణ, వేంకట సుబ్బయ్య తదితరులు ఆలపించిన కీర్తనలు అలరించాయి. ఈ కార్యక్రమములో వివిధ సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు డాక్టర్ ఆర్.ప్రసాద రావు, డి.ప్రసన్న కుమారి, పి.జానకి రామ్, ఒ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునీకరణలో వ్యవసాయ రంగం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి, ఒంగోలు ఎస్.శ్రీనివాసరావు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను కొత్తపట్నం -2 రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమా వేశంలో వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయు టకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయం తో రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలము ఉన్న ప్రతి రైతు ప్రభుత్వాల పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా చేపిం చుకోవాలని తెలిపారు. ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, ఒంగోలు రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ ఏఓ శ్రీనివాసరావు నాయక్, మండల వ్యవసాయాధికారి టివి బిజె మోహన్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రానున్నాయ్ మంచి రోజులు... వచ్చేది మన ప్రభుత్వమే

### ఇఫ్తార్ విందులో సయ్యద్ గౌస్‌మోహిద్దీన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని, వచ్చేది మన ప్రభుత్వమేనని వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. రంజాన్ మాసంతోనే వైసీపీకి మళ్లీ మంచి రోజులు ప్రారంభమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. వై.ఎస్.జగన్ సీఎంగా ఉన్నపుడు చేసిన మేలును ప్రజలు ఇపుడు గుర్తుచేసుకొంటు న్నారని ఆయన అన్నారు. బుధవారం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సయ్యద్‌గౌస్ మోహిద్దీన్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌ను కలిశారు. అనంతరం సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే ప్రజల్లో నెలకొన్న భ్రమలు తొలిగిపోయాయని అన్నారు. రాష్ట్రంలోని ముస్లిం, ఇతర మైనార్టీలు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అంతా వై.ఎస్.జగన్ పాలనే రావాలని మళ్లీ కోరుకొంటున్నారని ఆయన అన్నారు. వై.ఎస్.జగన్ నాయకత్వానికి ఆ అల్లాహ్ దీవెనలు ఉన్నాయని, ఈరంజాన్ మాసం నుంచే వైసీపీకి మంచి రోజులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇందుకు తాజా నిదర్శనం జగన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు పూర్తి స్థాయిలో విజయవంతం కావడమేనని ఆయన తెలిపారు. జగన్ మరోసారి సీఎం అవుతారని, ఈ సారి ప్రజలు ఆయన్ని శాశ్వత ముఖ్యమంత్రిగా ఎన్నుకొంటూ వస్తారని పేర్కొన్నారు. ఇదే రాబోవు రోజుల్లో జరిగేదన్నారు.





## పాములపల్లె గ్రామానికి రోడ్డు నిర్మాణం చేయాలి

గిద్దలూరు, మేజర్న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లె నుండి గిద్దలూరుకు వచ్చే రోడ్డు గుంతలమయమై ప్రయాణం కష్టంగా ఉందని పాములపల్లె గ్రామ ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కలిసి గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా సిఐటియు నాయకులు బి.నరసింహులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు గుంతలమయమై కంకర రాళ్లు వేయడంతో ప్రయాణం కష్టంగా ఉందని ఈ రోడ్డును త్వరితగా నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఆ గ్రామ సభ్యులు సుబ్బారెడ్డి, జె.ఆబేలు మాట్లాడుతూ ఈ గ్రామం నుండి గిద్దలూరుకు పనులు చేసుకునేందుకు దాదాపు రోజుకు 150 మంది పైగా ఇక్కడికే వస్తున్నామని రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ప్రయాణం కష్టంగా ఉందని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి పాములపల్లి నుండి గిద్దలూరుకు వచ్చే రోడ్డును నిర్మించాలని అన్నారు. కమిషనర్కి వినతి పత్రం ఇచ్చిన వారు సుబ్బారెడ్డి, ఎం.భాస్కర్, మార్క్, ఓ.లక్ష్మీనారాయణ, బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేకునాంబాదు, చింతలపాలెం గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'



బేస్తవారిపేట, మేజర్న్యూస్: మండలంలోని నేకునాంబాద్, చింతలపాలెం గ్రామాలలో గురువారం గిద్దలూరు సహాయ వ్యవసాయ పంచాలకులు డి.బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు బాలాజీ నాయక్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలు సేకరించి పంపిం చటం జరిగిందని ఆ నమూనాల ఫలితాలు వచ్చా యని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ మండల వ్యవసాయ అధికారిణి మెర్సీ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్.ఆదిగణేష్, గ్రామ వ్యవసాయ సహాయకుడు సత్యనారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం




దర్శి, మేజర్న్యూస్: జాతీయ సువార్తికుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెందటంపై ఆయన మృతికి సంతాపముగా దర్శి గ్రేస్ రీజనల్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ గుంటూరు కృపానందం, పాస్టర్ ఎన్.యేసయ్య, పాస్టర్ మల్లెల యోహానుల ఆధ్వర్యంలో మండలంలోని పాస్టర్లందరూ క్యాండిల్ వెలిగించి సంతాపం తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమానికి మద్దతుగా నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు, డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ సంపూర్ణ మద్దతును తెలియజేసి పాల్గొన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, హోం శాఖ మంత్రి స్పందించి క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్లు పౌలు, గర్నెపూడి యోనాష్, దళిత నాయకులు ప్రభాకర్, పలువురు మండలంలోని పాస్టర్లు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలంతా సమాయత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే



కొమరోలు, మేజర్న్యూస్: కార్యకర్తలంతా 100శాతం స్థానిక సంస్థలను కైవసం చేసుకోవడానికి సమాయత్తంగా ఉండాలని బుధవారం నాడు స్థానిక స్టేట్ బ్యాంకు వీధిలో ఏర్పాటుచేసిన తెదేపా కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలను, స్థానిక కార్యకర్తల అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ముఖ్యతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందంటే దానికి ప్రధాన కారణం కార్యకర్తల బలమేనని, కార్యకర్తలు అంతా కష్టపడి పనిచేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కావున ప్రభుత్వం కార్యకర్తలను ఎప్పుడు మర్చిపోదని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు స్థాయి వరకు కార్యకర్తలను బలోపేతం చేసుకుంటూ, సమాయత్తంగా ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడం, ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని ప్రజల వద్దకు చేర్చటం ఓవైపు చేస్తూ, ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాలను తిప్పికొడుతూ, ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, బిజ్జాల తిరుమలరెడ్డి, ఆయా గ్రామపంచాయతీలో నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయాన్ని డీఎల్పీఓ తనిఖీ



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం విడనాడి బాధ్యతగా పనిచేయాలని కనిగిరి డివిజనల్ పంచాయతీ అధికారి ఎన్.వి.యల్.హనుమంతరావు అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సందర్శించి రికార్డులు తనిఖీ చేసి గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పీఓ మాట్లాడుతూ మండలంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనిచేయడం లేదని విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధ్యతగా పనిచేసి నివేదికలను సకాలంలో అందజేయాలని బాధ్యతలను విస్మరించిన సిబ్బందిపై కఠినచర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని పంచాయతీల అభివృద్ధికి కృషిచేయాలని అదేవిధంగా ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించి మంచి గుర్తింపు పొందాలని మండలాన్ని ఆదర్శంగా అన్నిరంగాల్లో నిలపడానికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ యన్.వి.యల్.హనుమంతరావు, మండల పరిషత్ కార్యాలయ అధికారులు రాధాకృష్ణమూర్తి, రంజిత్ కుమార్, కార్యదర్శులు ఉన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో గల రైతు సేవా కేంద్రం వద్ద వ్యవసాయాధికారి ఏఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన ముఖ్యఅతిథులు జనసేన పార్టీ మార్కాపురం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, టీడీపీ యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డిని తర్లుపాడు గ్రామ నాయకులు కాళంగి శ్రీనివాసులు శాలువాతో సత్కరించారు. అనంతరం కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయటం చాలా గొప్ప కార్యక్రమం అని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి రావి బాషా పతి రెడ్డి, ఈర్ల వెంకటయ్య, ఎస్యంసి చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్,జనసేన మండల నాయకులు వెలుగు కాశీరావు,గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలుగొండారెడ్డి టిడిపి నాయకులు కుందురు చిన్న కాసిరెడ్డి, షేక్ కాశింవలి, ఈర్ల పెద్ద కాశయ్య, గోసు వెంకటేశ్వర్లు, దొడ్డా సుబ్బారెడ్డి, బాలకోటయ్య, జనసేన మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సువర్ణ, జనసేన నాయకులు రత్నకుమార్, మహేష్, సునీల్, మోషే శివకాశి తదితరులు రైతులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




రేపల్లె, మేజర్న్యూస్: రేపల్లె బార్ అసోసియేషన్ కు బుధవారంనాడు జరిగిన నూతన కార్యవర్గం 2025 26 సంవత్సరానికి అధ్యక్షులుగా గరికపాటి వెంకటగిరిధర్.. ఉపాధ్యక్షులుగా వాక వెంకట శివరాం ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా ఉప్పాల శ్రీనివాసరావు సహాయ కార్యదర్శిగా పి జాన్ హానక్.. కోశాధికారిగా ఆళ్ల సూరిబాబు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా చందోలు కోటేశ్వరరావు లైబ్రే రియన్ విభాగానికి ఎండి జహంగీర్ బేగ్.. ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి న్యాయవాది జి ప్రశాంత్ కుమార్ తెలి పారు. పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా పోటీ చేసిన ఆరేపాక కొండలరావు పై జీవి గిరిధర్ గెలు పొందారు ఉపాధ్యక్షులుగా పోటీ చేసిన వాక శివరాం ప్రసాద్ ఎర్రగళ్ల సాంబశివరావుపై గెలుపొందారు సహాయ కార్యదర్శి జాన్ హానోక్ దీనరాజుపై గెలు పొం దారు. కోశాధికారిగా ఆళ్ల సూరిబాబు వై రాజేష్ పై గెలు పొం దారు. అధ్యక్షులుగా పోటీ చేసిన కొండలరావు ప్యానల్ నుండి నలుగురు గెలుపొందారు జీవీ గిరిధర్ ప్యానల్ నుండి అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్య దర్శి పదవుల కు పోటీ చేసిన వారి గెలుపొందారు. కార్య వర్గ సభ్యులుగా వై ధర్మ తేజ జి కుమార్ బాబు జి రామారావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్ ప్రకటించారు అనంతరం నూతన కార్యవర్గంగా ఎన్నికైన సభ్యులకు ధృవీకరణ పత్రాలు ఎన్నికల అధికారి అందజేశారు. నూతన కార్యవర్గాన్ని సహచర న్యాయవాదులు అభినందించారు.



## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్న్యూస్: ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు, సియం సహాయనిది పేద ప్రజలు కు పెన్నిధి అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.దర్శి లోని డాక్టర్ లక్ష్మి నివాసం వద్ద తాళ్లూరు మండలం లోని లక్కవరం, తాళ్లూరు కు చెందిన నాన్నం అంజయ్య 46,849 రూపాయలు, ఆరాతోటి చిన్నమ్మాయి 42,324 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల లక్కవరం గ్రామ నాయకులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, హనుమారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన: ఎస్ఐ



కొమరోలు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు ప్రధాని రహదారి వెంట స్థానిక ఎస్సై జె.నాగరాజు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగంపై వాహన చోదకులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు తప్పక హెల్మెట్లు వినియోగిం చాలని, లేనట్లయితే ప్రస్తుతం వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, అంతకంటే ముందుగా ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రధానంగా హెల్మెట్ ఉపయోగపడుతుందని, లేనట్లయితే అను కోకుండా జరిగే ప్రమాదాల వల్ల తలకు తీవ్ర గాయా లైన వారు ప్రమాదం నుంచి బయటపడడం చాలా కష్టంగా ఉంటుందని తప్పక హెల్మెట్ వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 మందికి రంజాన్ తోఫా పంపిణీ



గిద్దలూరు, మేజర్న్యూస్: రంజాన్ పండుగ సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని 30 మంది పేద ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను గురువారం సాయంత్రం పంపిణీ చేసినట్లు ముస్లిం వెల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాజా హుస్సేన్ తెలిపారు. పేద ముస్లింలు సైతం రంజాన్ పండుగను ఆనందోత్స వాల నడుమ జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసినట్లు ఖాజా హుస్సేన్ తెలి పారు. వెయ్యి రూపాయల విలువ గల సరుకులను 30 మంది పేదలకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## వైసిపి కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్న్యూస్: ఈ 28న శుక్రవారం ఉదయం 10.30గం.లకు హనుమం తుని పాడు మండల కేంద్రం వైఎస్ఆర్సీపీ పార్టీ ఆఫీస్లో కనిగిరి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ మండల కార్యకర్తల, అనుబంధ కమి టీల సమావేశం కలదు. ముఖ్య అతిథిగా దద్దాల నారాయణ యాదవ్ పాల్గొంటున్నారు. ఎంపీపీ జడ్పీ టీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ కమి టీల అధ్యక్షులు, పంచాయతీ కన్వీనర్స్ కార్యకర్తలు జగనన్న అభిమానులు బూత్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.



## పోషణ్ భీ, పడాయ్ భీ పై మూడో రోజు శిక్షణ

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలం లోని బండ్లమూడి జడ్పీ హైస్కూల్ నందు చీమకుర్తి రామతీర్థం సెక్టార్లకు సంబంధించిన 52 మంది అంగన్వాడీ కార్యకర్తలకు చీమకుర్తి సెక్టార్ సూపర్వైజర్ కుంచాల ప్రమీల, రామతీర్థం సెక్టార్ సూపర్వైజర్ కే. దేవసేన పోషణ్ భీ, పఢాయ్ భీ పై మూడవరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ పిల్లలను గుర్తించడం అర్పిడబ్ల్యుడి 2016 వికలాంగుల హక్కుల చట్టం గురించి 21 వికలాంగత్వముల గురించి వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు గృహ సందర్శనలు చేయుట ద్వారా శిశువులను ఎలా సంరక్షించాలి అనే విషయం తల్లులకు తెలియజేసి పిల్లల ఆరోగ్యం మెరుగుపరచవచ్చునని తెలియజేశారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో అసెస్మెంట్ నిర్వహించి వారి సమగ్ర అభివృద్ధిని తల్లిదండ్రులకు తెలియజేయవచ్చని చెప్పడమైనది నవచేతన ఆదర్శిలా యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి జడ్పీ హైస్కూల్ కాంతారావు కూడా పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అమలు చేస్తున్న రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మర్రిపూడి, మేజర్న్యూస్: విద్యుత్ శాఖ అమలు చేస్తున్న రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దర్శి విద్యుత్ శాఖ ఈ ఈ పి శ్రీనివాసులు కోరారు. మార్చి ఒకటి నుండి జూన్ 30వ తేదీ వరకు ఈ రాగి పథకం అమలులో ఉంటుందని చెప్పారు. గృహ వినియోగదారులు పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ప్రస్తుతం కనెక్ట్ చేయబడిన లోడ్ ప్రకారం క్రమబద్ధీకరించు కోవాలని కోరారు. అనంతరం వారికి 50 శాతం సబ్సిడీ అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డి ఈ హరిబాబు, ఏఈ సుబ్బారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు అంకయ్య, మురళీకృష్ణ, లైన్మెన్ రమణారెడ్డి ,అసిస్టెంట్ లైన్మెన్ శ్రీనివాస రెడ్డి, జేఎల్ఎంలు బాల గురువయ్య, హనుమారెడ్డి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

పొదిలి, మేజర్న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం టిడిపి సభ్యత్వ గుర్తింపు కార్డులను టిడిపి పట్టణ కన్వీనర్ ముల్లా కుద్దూస్, టిడిపి నాయకుల సమక్షంలో బూత్ కన్వీనర్లకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికార సారథులు, కే ఎస్ ఎస్ కమిటీ ఏర్పాటు దాని ప్రాముఖ్యత గురించి బూత్ కన్వీనర్లకు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, దివ్వెల మురళి, అల్లా బకాష్, ముల్లా జులాని, ముని శ్రీను, జ్యోతి మల్లికార్జున, టిడిపినాయకులు, బూత్కన్వీనర్లు పాల్గొన్నారు.



# నగర పంచాయితీలో తక్షణం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలి




పొదిలి, మేజర్న్యూస్: నగర పంచాయతీలో తక్షణం ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని సిపియం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు యం.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పొదిలిలో నీరు, డ్రైనేజీ, పొదిలి పెద్దచెరువును త్రాగునీటి రిజర్వాయర్ గామార్చాలని సిపియం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయితీలో త్రాగు, వాడుక నీరులేక పేదలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. 40 యేండ్ల క్రితం నిర్మించిన యన్.ఎ.పి., బుగ్గచలం వాటర్ పథకాలు పెరిగిన పట్టణ ప్రజల నీటి అవసరాలకు ఏ మాత్రం సరిపోవటంలేదన్నారు. పట్టణంలోని పలుకాలనీలలో సరైన డ్రైనేజీ సౌకర్యం లేక ఎక్కడికక్కడే మురుగునీరు నిల్వఉండి ధుర్గం ధంతో దోమల నిలయంగా మారి విషజ్వరాలు అంటు వ్యాధులు ప్రభలుతున్నాయన్నారు. పట్టణంలోని డ్రైనేజీ, నీటి సమస్య పరిష్కరించకుంటే భవిష్యత్లో ప్రజలు రోడ్ల మీదకి రావాల్సివస్తుందని హెచ్చరించారు.

అనంతరం పొదిలి నగర పంచాయితీ కమీషనర్ పి.శ్రీనివాసులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిపియం పొదిలి ప్రాంతీయ కమిటి కన్వీనర్ పి.బాలనర్సయ్య, నాయకులు జి.నరసింహారావు, ఆర్.తిరపతయ్య, ఎ.శ్రీనివాసులు, యం.సుబ్బారావు, ఎ.బాదుల్లా, నేతపాలెం, బ్రహ్మయ్య తోట, కాటూరి వారిపాలెం, ప్రకాష్నగర్ ప్రజలు వి.అనిత,వడ్డే ఆనంద్, వడ్డే నరేంద్ర,రమణ,పి. ధినేష్, రమ, అంజమ్మ, మల్లేశ్వరి, చంద్ర, సాంబ,రాజు, బార్గవ్లు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ

**మునిసిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్**



కనిగిరి, మేజర్న్యూస్: ప్రభుత్వ ఆదేశముల మేరకు ఇంటి పన్నులు, ఖాళీ స్థలము పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు ఉన్న వడ్డీ నుండి 50శాతం వడ్డీ మాఫీ చేయుచున్నట్లు కనిగిరి పురపాలక సంఘము కమీషనర్ కె.డానియల్ జోసెఫ్ తెలిపారు. పురపాలక సంఘం పరిధిలోని ఇంటి పన్నులు, ఖాళీ స్థలము పన్నులు పాత బకాయిలు కలిపి 2024-25 సంవత్సరం వరకు ఏక మొత్తంలో చెల్లించిన వారికి ఇంటి పన్నులు, ఖాళీ స్థలము పన్నులు పై ఉన్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీ రాయితీ కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని ఇంటి పన్నులు ఖాళీ స్థలము పన్నులు ఒకే సారి చెల్లించి 50శాతం వడ్డీ మినహాయింపు పొందాలని సూచించారు. ఈ అవకాశం ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే ఉంటుందన్నారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారం, పండుగ సెలవు దినములలో కూడా పన్నులు చెల్లించేందుకు పురపాలక సంఘము కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని, గృహ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ బి పడాయి బిపై శిక్షణ



తర్లుపాడు, మేజర్న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్కాపురం ప్రాజెక్ట్ అంగన్వాడీ కార్య కర్తలకు పోషన్ భీ, పడాయి బీ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బి.సుశీలదేవి, ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు 3వ రోజు శిక్షణలో భాగంగా పోషన్ భి పడాయి భి, దివ్యాంగ పిల్లలకు వైకల్యం గురించి, చిన్నపిల్లల ఆధారిత సంరక్షణ ఇసిసిఇ, వాట్సాప్ల సహాయంతో నిత్యం నేర్పటం వల్ల వారి మానసిక, మేధాశక్తి అభివృద్ధి చెందుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అటు మానసిక అభివృద్ధి మాత్రమే కాకుండా, విద్యను సరళంగా అర్థం చేసుకునేలా చేయడంలో కూడా ఆటలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ప్రత్యేకంగా ఆటల ద్వారా పిల్లలు విషయాలను వేగంగా అర్థం చేసుకోవడమే కాకుండా, శ్రమశీలత, సహకారం, ఏకాగ్రత వంటి నైపుణ్యాలను కూడా అలవర్చుకుంటున్నారు. ఈ శిక్షణా తరగతుల్లో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు పాల్గొని, నేర్చుకున్న పద్ధతులను తరగతి గదుల్లో అనుసరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు

పొదిలి, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులకు మంగళవారం స్థానిక నగర పంచాయతీ పరిధిలోని షా ఉల్ ఉలూమ్ కాలేజీలో షంషీర్ అలీ బేగ్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉన్న ముస్లింల ప్రార్థనలు ఫలించి వారి కుటుంబాల్లో అల్లా అన్ని విధాల మంచి చేయాలని ఆయన కోరారు. ముందస్తుగా ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, నాయకులు పాల్గొన్నారు.





## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్కు వినతి

చీమకుర్తి, మేజరన్యూస్: నక్కల వాగు దగ్గరలోని క్రిస్టియన్ పాలెం నివాసితులకు మంచినీటి పైపులైన్లు వేసి మునిసిపల్ వాటర్ సరఫరా చేయాలని, తక్షణం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని, ఒక బోరింగు వేయాలని, 1వార్డ్ పరిధిలోని పాటిమీదపాలెంలో సిమెంట్ రోడ్,సైడ్ కాలువ నిర్మించాలని కోరుతూ మునిసిపల్ కమీషనర్ వై.రామకృష్ణయ్య, చైర్ పర్సన్ చంద్ర రాజ్యలక్ష్మి లకు, కౌన్సిలర్ లకు ప్రజా చైతన్య యాత్రల సందర్భంగా వచ్చిన సమస్యలను వివరించి అర్జీలు ఇచ్చారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమీషనర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు కుమ్మిత శ్రీనివాసులు రెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అనంతవరం సర్పంచ్ చెక్ పవర్ రద్దు




టంగుటూరు, మేజర్న్యూస్: మండలంలోని అనంతపురం గ్రామ సర్పంచ్ యు.శివరామరాజు అవినీతి ఆరోపణలపై తాత్కాలికంగా చెక్ పవర్ రద్దు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారుల నుండి ఆదేశాలు జారీచేశారు. సర్పంచ్ శివరామ రాజుపై గ్రామ ఉపసర్పంచ్ కసుకుర్తి భాస్కర్ ఫిర్యాదు చేయటంతో జిల్లా అధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు చేపట్టగా పంచాయతీ పరిధిలో పనులు జరగకుండా ఆనాటి గ్రామ కార్యదర్శి జీవి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ శివరామరాజు కలిసి 25లక్షలు నిధులు గోల్మాల్ జరిగినట్లు నిర్ధారణ కావడంతో జిల్లా పంచాయతీ అధికారులు పలుసార్లు సర్పంచ్ శివరామ రాజును వివరణ కోరగా సమాధానం లేకపోవడంతో సర్పంచ్ శివరామ రాజు చెక్ పవర్లో తాత్కాలింగ రద్దు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పెద్దారవీడు, మేజర్న్యూస్: మండలంలోని గుబ్బారు గ్రామం దగ్గర జాతీయ రహదారిపై ఆటోను గుర్తుతెలియని వాహనం గుద్దగా ఆటోల ప్రయాణిస్తున్న మహిళ మృతి చెందగా ఆటో నడుపుతున్న ఆమె భర్తకి గాయాలయ్యాయి. వీరిది నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామం కాగా వీరు సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఎర్రగొండ పాలెం వచ్చి నివాసం ఉంటూ ఆటోలో కూరగాయలు వేసుకుని చుట్టుపక్కల గ్రామాలలో అమ్ముకొని జీవిస్తుంటారని తెలిసింది. మృతురాలి పేరు మానపాటి లక్ష్మీదేవి, 51 సం.లు, గాయపడిన ఆమె భర్త పేరు వెంకటేశ్వర్లు అని తెలిసింది. వీరి కుమారుడు మానుపాటి సంపత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దరవీడు ఎస్ఐ పి.అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఒంగోలు నగర సమస్యలను పరిష్కరించాలి



**సత్వరం టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు కేటాయించాలి**

**కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా, డిఆర్వోకి వినతి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: దశాబ్దాలుగా ఒంగోలు నగరంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని, అందుకు తగినన్ని నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, పేదలందరికీ రెండేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని, టిడ్కో ఇళ్లను పూర్తిగావించి లబ్ధిదారులకందించాలని, నగరంలో మౌలిక వసతులు మెరుగుపరచాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ నెల 7 నుంచి 17 వరకు పది రోజులు పాటు సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్యయాత్రలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి నగరంలోని పలు డివిజన్ల నుంచి తరలివచ్చిన ప్రజలు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు కోకొల్లలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి పాలకవర్గాలు చేపట్టిన చర్యలు నామమాత్రమేనన్నారు. ఈనెల 7 నుంచి 17 వరకు తమ పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో క్షేత్రస్థాయిలో సమస్యలు పరిశీలించామన్నారు. పార్టీ జిల్లాకమిటీ సభ్యురాలు కె.రమాదేవి మాట్లాడుతూ నగరంతోపాటు, శివారు కాలనీలలో మందుబాబులు వీరంగం చేస్తున్నారని వారి నుంచి మహిళలకు రక్షణ కావాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పార్టీ ప్రతినిధులు జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు వినతి పత్రం అందించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు ఇతర సమస్యలపై కలెక్టర్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి. కల్పన, నగర కమిటీ సభ్యులు ఎస్డి హుస్సేన్, జి. ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు దామా శ్రీనివాసరావు, నగర నాయకులు టి.మహేష్, నగరంలోని పలు డివిజన్లకు చెందిన స్థానికులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఏడుగురు బాధితులకు 7 లక్షల 75 వేల 012 రూపాయలు విలువచేసే 7 సీఎం రిలీఫ్ చెక్కులను సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. సంతనూతలపాడు మండలం పెర్ణమిట్ట కు చెందిన పి రమణమ్మకు, లక్ష 29 వేల 163 రూపాయల చెక్కును, బొడ్డు వారి పాలెం గ్రామానికి చెందిన పి.రామయ్యకు రూ.59,540లు, పేర్నమిట్టకు చెందిన జి.వెంకటేశ్వర్లకు రూ.34,730లు, అదే గ్రామానికి చెందిన జి.సురేష్‌కు రూ.1,43,502లు, నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన జి.అనిల్ కుమార్‌కు రూ.66,901లు, కే.తక్కెళ్ళపాడుకు చెందిన కే.శేషమ్మకు రూ.80 వేలు అదే గ్రామానికి చెందిన ఎన్.శ్రీదేవికి 45 రూపాయలు విలువ చేసి సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, చీమకుర్తి మండలాల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, తేళ్ళ మనోజ్ కుమార్, మండవ జయంతి బాబు, గొట్టిపాటి రాఘవరావు, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరు వెంకటేశ్వరరావు అలియాస్‌బాబు, మాజీ ఎంపీపీ వివరం గోవిందు, ఒంగోలు పట్టణ జనసేన పార్టీ కార్యదర్శి కందుకూరు వాసు, 41వ జనసేన పార్టీ శ్రీనివాసరావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సమీక్షించిన ఎంపిపి మూడమంచు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో అన్ని గ్రామపంచాయితీలలో ఉపాధి పనులు చేపట్టి కూలీలకు తగిన వేతనం పొందేలా సిబ్బంది కృషిచేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై అధికారులు సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామాల్లో ఉపాధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో మౌళిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి పనులను పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని ప్రస్తుతం వేసవి ఎండలు తీవ్రత కారణంగా పనులను ఉదయాన్నే ప్రారంభించి పనుల ప్రదేశంలో మజ్జిగ, మంచినీరు అందుబాటులో ఉంచాలని కూలీలకు తగిన వేతనం పడేలా చూడాలని అవినీతి అక్రమాలు బోగస్ మస్టర్లు లేకుండా చూడాలని బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ యల్.బ్రహ్మయ్య, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మిర్చి విత్తనాల గ్రేడింగ్‌పై విజిలెన్స్ అధికారుల దాడులు



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో పొలాల్లో గ్రేడింగ్ మిషన్లు ప్రాసెసింగ్ మిషన్లు ఉపయోగించి అక్రమంగా మిర్చి విత్తనాలను ప్రాసెసింగ్ చేస్తున్న వారిపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు గుంటూరు ఆదర్శనగర్ కు చెందిన సంపతి శ్రీనివాసరావు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా రైతుల నుండి టోకో ధరకు మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసేందుకు ఎటువంటి అనుమతులు లేకుండా అధిక ధరలకు అమ్మకాలు తెలుపుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు 7875 కేజీల విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు వీటి విలువ 498750 రూపాయల విలువగల సరుకును సీజ్ చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

ఈ దారులలో గుంటూరు విజిలెన్స్ సిఐ కె చంద్రశేఖర్ పల్నాడు విజిలెన్స్ సిఐ పి శివాజీ గుంటూరు విజిలెన్స్ ఏవో ఆదినారాయణ పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన దర్శి డిఎస్పీ



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను బుధవారం దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న కేసుల గురించి సీఐ టీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్క రించాలని పేర్కొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఒక్కడే 1200 కర్రల పచ్చాకు అల్లిన కార్మికుడు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడులో బుధవారం పెరుగు వెంకట్రావు బ్యారిన్ వద్ద తాళ్లూరు మండలం లింగాలపాడు గ్రామానికి చెందిన గోగుల అంకయ్య ఒంటి గుర్రంపై 1200 కర్రల పచ్చాకు అల్లకం చేసి పలువురు మన్ననలు పొందారు. 46 సంవత్సరాల కార్మికుడు అంకయ్య ఒంటి గుర్రం రికార్డు సృష్టించారు. తుమ్మల చెన్నయ్య మేస్త్రి వద్ద అంకయ్య పనిచేస్తున్నారు.

## ఉప్పలపాడులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



పొదిలి, మేజర్‌న్యూస్:మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో బుధవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి షేక్ జైనువద్దిన్, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవా గోపీలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్‌ఫెడ్‌ల ద్వారా కందులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోగినేని ఏడుకొండలు, తలమల్ల వెంకట్రావు, ముప్పరాజు శీను, గోరంట్ల రత్తయ్య ఏలూరి వెంకటరెడ్డి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సంచాలకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చం నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టీడీపీ మాజీ అధ్యక్షుడు టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా న్యాయవాది పరిటాల సురేష్ ఆధ్వర్యంలో దర్శి నియజకవర్గం టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండ్లమూరు మండలపార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీను, శంకర్, మస్తాన్ వలి, వెంకటేశ్వర రెడ్డి, శ్రీను, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ మార్క్ చర్చి వద్ద క్రైస్తవ సంఘం సోదరులు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. దైవజనులు అంతర్జాతీయ సువార్తికులు, సమకాలీన క్రైస్తవ సమాజంలో చరిత్ర విషయ పరిజ్ఞానం కలిగిన ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆయన మరణము వెనకాల అనేకమైన అనుమా నాలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో రత్న శేఖర్, శామ్యూల్ మోజెస్, డేటా దివాకర్, రవిశంకర్, రాజేష్ పీటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21, 22, 23 తేదీలలో సిపిఐ జిల్లా మహాసభలు



దర్శి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 17వ జిల్లా మహాసభలో జూన్ 21, 22, 23 తేదీలలో దర్శిలో జరుగుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ తెలిపారు. సిపిఐ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం స్థానిక ఏపిటిఎఫ్ కార్యాలయంలో బుధవారం జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల వేడుకలు జరుపుకుంటూ మహాసభలకు సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రస్తుత దేశ రాష్ట్ర రాజకీయ పార్టీల ఆలోచనలు ప్రమాదకరంగా ఉన్నాయని, రాష్ట్రంలో ఉన్న ప్రధాన మూడు పార్టీలు బిజెపికి తొత్తు లుగా అనుకూలంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను మోడీ, అమిత్ షా లకు తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.డి యాసిన్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో మన జిల్లా ఎమ్మెల్యేలు ఘోరంగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు మాట్లాడుతూ జూన్ 21, 22, 23 తేదీలలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదానికి నియోజకవర్గ ప్రజలం దరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి ఎస్.రామాంజి యాదవ్, ముండ్లమూరు మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి, దొనకొండ మండల కార్యదర్శి సిహెచ్ గురు మూర్తి, సింగరకొండ శ్రీను, కల్లూరి పెద్ద ఆంజనేయులు, ఇత్తడి ఇర్మియ, కె.వి.రెడ్డి, సిహెచ్ అరుణమ్మ, వి.శ్రీను, స్టాలిన్, తన్నీరు వెంకటేశ్వర్లు సిపిఐ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన విద్యుత్తు అందించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్తు సేవలు అందించాలని, పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాలపై దృష్టి సారించి బకాయిలు వసూలు చేయాలని దర్శి విద్యుత్ ఈ ఈ పి శ్రీనివాసులు అన్నారు. ముండ్లమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ లో బుధవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యుత్ వినియోగదారులకు సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్తు ఉచితంగా అందిస్తోందని ఈ పథకాన్ని అర్హులైన వారు వినియోగించు కోవాలన్నారు. అలాగే మిగిలిన వారు కిలో వాట్స్ కు 78 వేల రూపాయలు సబ్సిడీ అందిస్తుందని ప్రతి ఒక్కరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని వ్యవసాయ బకాయలు, గృహ వినియోగ బకాయిలు ఎక్కువగా ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వసూలు చేసి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. అలాగే గతంలో తక్కువ వాట్స్ ఉన్న వినియోగదారులు, ఇప్పుడు ఎక్కువగా వినియోగిస్తున్నారని, దాన్ని మార్పు చేయడానికి ప్రభుత్వం 50శాతం రాయితీస్తుందని గృహ వినియోగదారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. విద్యుత్ సిబ్బంది లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విద్యుత్ మరమ్మతు సమయంలో ఎర్త్ వైర్లు ఉపయోగించుకోవడానికి పోల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి ఈడి వి.కృష్ణారెడ్డి, ఏఈ కే.అంకబాబు, ఎల్ఐ ఎస్ సాంబయ్య, లైన్ మాన్లు పివి ఆంజనేయులు, సోమలా నాయక్, కోటేశ్వరరావు, జేఎల్ఎంలు పాల్గొన్నారు.

# ఎం.ఎస్.సి.డి పరికరం ద్వారా వేలిముద్రల సేకరణ



బాపట్ల మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు సమర్థవంతంగా రాత్రి పూట గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. గస్తీ విధుల గురించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపేందుకు, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో జిల్లా పోలీసులు రాత్రిపూట గస్తీ విధులు పటిష్టంగా నిర్వహిస్తున్నారన్నారు. ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ రాత్రి వేళల్లో లాడ్జిలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లలో కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తున్నారన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ (ఎం.ఎస్.సి.డి) పరికరం ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించి వారి గత నేర చరిత్ర తెలుసుకోవడం జరుగుతుందన్నారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న 7953 మంది వ్యక్తుల వేలిముద్రలను ఈ పరికరం ద్వారా స్కాన్ చేయడం జరిగిందన్నారు. వారిలో 17 మంది గతంలో వివిధ రకాల కేసులలో ముద్దాయిలుగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అత్యవసర సమయంలో మినహా వివిధ కారణాలతో అర్ధరాత్రుళ్లు బయటకు వచ్చేవారు తప్పనిసరిగా వారి యొక్క వ్యక్తిగత గుర్తింపు కార్డు ఏదైన వెంట తెచ్చుకోవాలన్నారు. గుర్తింపు కార్డు లేనివారిని అనుమానితులుగా పరిగణించి విచారించవలసి ఉంటుందన్నారు. గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రశ్నించినప్పుడు వారికి సహకరించాలన్నారు. నేరాలను నియంత్రించడానికి పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాధా మాధవి. బాపట్ల పట్టణం బాలసదనంలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎవరైనా చట్ట వ్యతిరేకంగా బాల్యవివాహాలు నిర్వహించిన ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు నీలిమ మాట్లాడుతూ బాల్యవివాహ రహిత భారతదేశాన్ని రూపొందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,18 సంవత్సరాలు వయస్సు నిండని బాలికలకు వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని, దీనిని అంతమొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి పురుషోత్తం, బాలల సంరక్షణ అధికారి కృష్ణ,సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్,ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు మద్దిబోయిన అమృత్, డిసిపిఓ సిబ్బంది హాజరైనారు.అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.



## ఉపాధి పనుల్లో మేట్ వ్యవస్థ కీలకం

### - ఏపీఓ శ్రీనివాసనాయక్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధి పనులకు సంభందించి కూలీలకు తగిన వేతనం పొందేలా పని చేయించ వలసిన భాద్యత మేట్లపైనే ఉంటుందని ఏపీఓ శ్రీనివాస నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఎంపికైన మేట్లకు శిక్షణా కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు తగిన వేతనం 300 రూపాయలు వచ్చేలా మేట్లు కూలీలచే పనిచేయించాలని అదేవిధంగా కూలీలను సరైన సమయానికి తీసుకు వచ్చి ప్రభుత్వ కొలతల ప్రకారం పనిచేయించి నిర్దేశించిన వేతనం వచ్చే విధంగా మేట్లు చూసి ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేయించాలని పని ప్రదేశంలో కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని విధి నిర్వాహణాలో మేట్లు బాధ్యతగా పనిచేయించి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి కృషిచేయాలని మేట్ వ్యవస్థ బలోపేతానికి అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు ఏపీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, ఇసి, సిబ్బంది, మేట్లు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### - ఏఓ బి.సంపత్ కుమార్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భూములు కలిగిన ప్రతిరైతు తమ రైతుసేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు, అరివేముల సచివాలయాల పరిధి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వరి,జొన్న పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు పలుసూచనలు చేశారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి రైతుసేవా కేంద్రాల్లో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే తమ చరవాణికి గుర్తింపు నెంబర్ వస్తున్నట్లు ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ గుర్తింపు నెంబర్ అవసరమని అన్నారు. అదేవిధంగా మండలంలో పెదగోగులపల్లె రైతుసేవా కేంద్రంలో ప్రభుత్వం కందులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు క్వింటాలుకు 7550 రూపాయలు ధర చెల్లిస్తున్నట్లు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఎఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది వెంకటరెడ్డి, శ్రీకాంత్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నవోదయం 2.0 ర్యాలీ



బాపట్ల, మేజర్‌న్యూస్: నవోదయం 2.౦ కార్యక్రమంలో భాగంగా బుధవారం బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల స్టువర్టుపురం, బేతపూడి గ్రామాలలో అసిస్టెంట్ కమిషనర్,ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఒంగోలు కె.విజయ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్, బాపట్ల జి.దేవదత్తు, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్, బాపట్ల బి.వెం కటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రచార రథాన్ని ప్రారంభించి బేతపూడి గ్రామంలో నాటు సారాయి గురించి అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి గీతిక, సబ్ ఇన్స్పెక్టర్ డి ప్రభుదాస్, ఎస్ మౌనిక సిబ్బంది పాల్గొన్నారు.




## నోటి ఆరోగ్యమే దేహం ఆరోగ్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: నోటి ఆరోగ్యమే దేహ ఆరోగ్యం అని ప్రతి ఒక్కరూ నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని దంత వైద్య నిపుణులు డాక్టర్ మెర్సీ అన్నారు. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద నోటి వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు డాక్టర్ మెర్సి మాట్లాడుతూ నోరు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, పొగాకు, పాన్, జర్ద ఖైనీ మొదలగు వాటి జోలికి పోకుండా ఉండాలనీ, వాటికి వ్యసనంగా మారకుండా ఉండాలన్నారు. వాటివల్ల వివిధ రకాల నోటి క్యాన్సర్లు వస్తున్నాయనీ తెలిపారు. చిన్నపిల్లలలో కూడా 70 శాతం మంది ఎదో ఒక రకమైన దంతసమస్యలతో బాధపడుతున్నారనీ అన్నారు. ముందు జాగ్రత్తగా ప్రతి ఆరునెలలకు ఒక్క సారి దంత పరీక్షలు చేపించుకోవాలన్నారు. తరచూ వచ్చే నోటి సమస్యను పరిష్కరించు కునేందుకు ఉదయం,సాయంత్రం నోటిని రెండు సార్లు శుభ్రపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శరత్ కుమార్, డాక్టర్ వాహిలా చౌదరి, డాక్టర్ అనిత జ్యోతి, డాక్టర్ ప్రదీప్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోళ్లు



అద్దంకి, మేజర్‌న్యూస్: నాగులపాడు సహకారసంఘం అధ్వర్యంలో కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల క్రితం మండలం లోని కొటికలపూడి, తిమ్మాయపాలెం గ్రామాలకు చెందిన రైతులు పండించిన కందులు శింగరకొండ వద్ద గల కందుల కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చారు. నాఫెడ్ అధికారులు కందుల నాణ్యతను పరిశీలించిన అనంతరం పగుళ్లు ఉన్నాయని, తేమశాతం సరిపడా లేదంటూ తొలుత అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి రైతులు కొంతమేర అసహనానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి కె.వెంకటకృష్ణ, నాగులపాడు సహకార సంఘం సీఈవో శివప్రసాద్ లు రంగప్రవేశం చేశారు. దూరప్రాంతం నుంచి తెచ్చిన కందులు కొనుగోలులో ఆటంకాలు కలిగించొద్దని, అవసరమైతే రెండురోజులపాటు ఇక్కడే ఉంచి తేమ శాతం అందుబాటులోకి వచ్చిన తరువాత కొనుగోలు చేయాలని సూచించారు. బహిరంగ మార్కెట్లో క్వింటా కందుల ధర రూ.6,200లు ఉండగా కొనుగోలు కేంద్రాల వద్ద రూ. 7.550లు అందిస్తున్నారు. నిబంధనల ప్రకారం తేమశాతం 12 వరకు ఉండాలని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అధికారుల ప్రతిపాదనలను రైతులు, నా ఫెడ్ అధికారులు ఆమోదించడంతో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి.

## పన్ను చెల్లించాలి

దర్శి, మేజర్‌న్యూస్: దరిశి నగరపంచాయితి పరిధిలో 2024-25 సంవత్సరకు ఆస్థి పన్ను ఖాళీ స్థలం పన్నుల బకాయిలను ఈ నెల 31వ తేది లోపు ఏక మొత్తంలో చెల్లించి వడ్డీలో 50శాతం రాయితీ పొందగలరని కమిషనర్ మహేష్ కోరారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనగలరని, పన్నులు సకాలములో చెల్లించి నగరపంచాయితి అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.



## అగ్ని ప్రమాదానికి గృహం దగ్ధం 5 లక్షలు ఆస్తినష్టం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన సంఘటన కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. వి ఆర్ ఓ ,బాధితుల కథనం ప్రకారం దమ్మన్నవా రిపాలెం గౌడపాలెంకు చెందిన నల్లమోతు అర్జున రావుకు చెందిన రాతి గోడల తాటి ఆకుల గృహంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కట్టుబట్టలతో అర్జునరావు దంపతులు బయటపడ్డారు. చుట్టు పక్కల వారు మంటలు ఆర్పే లోపు గృహం పూర్తిగా దగ్ధమైనది.ఈ ప్రమాదంలో గృహోపకరణాలు, వంట పాత్రలు ,దుస్తులు,డబ్బులు, బంగారం ,గుర్తింపు పత్రాలు పూర్తిగా కాలిపోయి 5 లక్షలు నష్టం సంభవించినట్లు వి ఆర్ ఓ పోతురాజు అంచనా తయారుచేసి తహశీల్దార్ కు రిపోర్ట్ అందజేశారు.బాధిత కుటుంబంకు బియ్యం అందజేశారు.అగ్నిప్రమాదంకు కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అని బాధితులు తెలిపారు.

## కో ఆప్షన్ సభ్యులు ఎన్నిక సందర్భంగా 144 సెక్షన్: ఎస్సై చౌడయ్య

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎంపీడీవో కార్యాలయంలో కోఆప్షన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆ కార్యాలయ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్‌ను అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు యర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ తమ ప్రతినిధులను ఎన్నుకోవడానికి అవకా శాన్ని కల్పిస్తుందన్నారు. స్వేచ్ఛగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. విచారణ కోసం కమిషన్ ప్రత్యేక హెల్ప్ లైన్, ఆన్లైన్ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా నందు పొలిటికల్ పార్టీల పోస్టులు పెట్టడం కానీ ప్రోత్సహించటం వంటివి చేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో వేసవి ఎండలు తీవ్రతదృష్ట్యా అన్నిగ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సమస్య రాకుండా చూడాలని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన తాగునీటికి ఎటువంటి సమస్యలు లేకుండా బోరు మోటార్లు,చేతిపంపులు మరమ్మతులు చేపట్టాలని అవసరమైన పక్షంలో మండల పరిషత్ ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు గురించి అడిగి తెలుసు కుని పరిష్కరించడానికి కృషిచేయాలని అదేవిధంగా గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న ఆర్.ఓ.వాటర్ ప్లాంట్లను మరమ్మతులు చేయించి మంచినీరు అందించాలని అంతేకాకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమం చేపట్టాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఎంపిపి సూచించారు. ఈ సమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణమూర్తి, జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, డాక్టర్ మురళి, ఇఓపిఆర్డీ రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతు రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి నేడు: మేరుగు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రైతు రోడ్ ఎక్కే పరిస్థితి వచ్చిందన్నారు బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మేరుగు నాగార్జున. బాపట్ల పట్టణం రథం బజార్ లో గల కోన భవన్ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి పట్టణ మండల అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొని పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్నరు. రైతుల సంక్షేమానికి బాటలో వేయాల్సిన ప్రభుత్వం బీటలు వేస్తుందని రైతులు కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ఆలో లక్ష్మణ అంటున్నారని అన్నారు. దానికి తార్కానమే ఇంతకుముందు పాలించిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందర్నీ సమన్యాయపరచు కుంటూ రైతు పక్షపాతిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కలెక్టర్ ద్వారా వ్యక్తిత్వాన్ని తెలియ పరచారన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధంగానే ప్రభుత్వ పనితీరు ఉందే తప్ప ముందుకు వెళ్ళలేని పరిస్థితి లో ఉందన్నారు. గుంటూరు మిర్చి యార్డు పర్యటనలో మిర్చి రైతుల సమస్య పట్ల మా ప్రభుత్వంలో కేంద్రంతో సంప్రదించి మిర్చి కొనుగోలు చేయాలని లేని పక్షంలో మేమే కొంటామని హామీ ఇచ్చారని అన్నారు.

## కొల్లూరు విద్యార్థికి నవోదయలో సీటు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నవోదయ సీటు సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి జ్యోతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, ఈపూరు ఎంపీపీఎస్లో చదువుతున్న విద్యార్థి వరుణ్ తేజ్ ఎంపిక య్యారని అన్నారు. ఈ సీటు రావడానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు విద్యార్థికి శిక్షణ ఇచ్చారు.

## పోలీస్ వలయంలో త్రిపురాంతకం

### - మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండల పరిషత్ ఎన్నిక 27న పోలీసు వలయంలో జరుగనున్నది. ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మండల ఉపాధ్యక్షురాలు ఆళ్ల సుబ్బమ్మ పదవి బాధ్యతలు తీసుకోవలసి ఉండగా అదే పార్టీలో చల్లజ్యోతి మండల అధ్యక్ష పదవిపై కన్నేసి అధికారపార్టీ అండతో కొంతమంది సభ్యులను చీర తీసుకొని ఈ ఎన్నికకు సిద్ధమైంది దీంతో త్రిపురాంతకం మండల పరిషత్తు అధ్యక్ష ఎన్నిక పోలీసు బందోబస్తు తో నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో ఆళ్ల సుబ్బమ్మ భర్త మాజీ ఎంపీపీ ప్రస్తుతం గుట్టలఉమ్మడివరం ఎంపీటీసీ సభ్యుడు కావడంతో ఈ ఎన్నికల్లో ఆంజనేయ రెడ్డి కుల దూషణ చేశాడని ఫిర్యాదు పై రిమాండ్ లో ఉన్నారు ఆంజనేయ రెడ్డి ఓటింగ్ లో పాల్గొనేందుకు రాజ్యాంగంలో ఉన్న హక్కు ప్రకారం న్యాయస్థానం నుండి అనుమతి పొంది 27వ తేదీ అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు ఈ విషయంలో చల్లా జ్యోతి తెలుగుదేశం పార్టీలో చేరి అధికారం చేపట్టే అవకాశం కూడా ఉందని మండల రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నట్లు సమాచారం ఎన్నిక సజావుగా జరిగేందుకు స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ అస్సాను జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో 200 మంది పోలీసులను త్రిపురాంతకంలో రక్షణగా బందోబస్తు నిర్వహించి ఎన్నికలను సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.బయట వ్యక్తులు ఎవరు కూడా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉండరాదని 144 సెక్షన్ విధించినట్లు సిఐ తెలిపారు.

## ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ తాత్కాలిక రద్దు

బాపట్ల మేజర్ న్యూస్: ఎస్టీలు, దివ్యాంగుల కొరకు శుక్రవారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఈనెల 28వ తేదీన తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనివార్య కారణాలు, పరిపాలన సౌలభ్యంలో భాగంగా మార్చి నెలలో జరగవలసిన ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ మాత్రమే రద్దు చేశామన్నారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు ఎవరూ శుక్రవారం రోజు కలెక్టరేట్ కి రావద్దని సూచించారు. ఈ విషయాన్ని జిల్లాలోని ఎస్టీలు, దివ్యాంగులు గమనించాలని కోరారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడాలో 518 పోస్టుల భర్తీ

బ్యాంక్ ఆఫ్ బరోడా రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 518 ఖాళీలను భర్తీ చేయనుంది. పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏ, సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 11 దరఖాస్తులకు చివరితేది. అభ్యర్థులు నోటిఫికేషన్ చెక్ చేసుకోవడానికి, పూర్తి వివరాలు తెలుసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://www.bankof baroda.inచూడొచ్చు.

**భర్తీ చేయనున్న పోస్టులు :**
సీనియర్ మేనేజర్, మేనేజర్- డెవలపర్ ఫుల్‌స్టాక్, ఆఫీస్- డెవలపర్, సీనియర్ మేనేజర్, ఆఫీసర్- క్లౌడ్ ఇంజినీర్, ఆఫీసర్- ఏఐ ఇంజినీర్, మేనేజర్- ఏఐ ఇంజినీర్, సీనియర్ మేనేజర్ ఏఐ ఇంజినీర్, ఆఫీసర్ ఏపీఐ డెవలపర్, మేనేజర్ ఏపీఐ డెవలపర్, మేనేజర్- నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, సీనియర్ మేనేజర్ డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్ తదితర పోస్టులు ఉన్నాయి.

**ముఖ్యమైన సమాచారం :**
**మొత్తం ఖాళీల సంఖ్య: 518**
**అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏ, సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
**వయోపరిమితి:** పోస్ట్ గ్రేడ్- ఎంఎంజీ/ ఎస్-3 పోస్టులకు 27 నుంచి 37 ఏళ్లు, ఎంఎంజీ/ ఎస్-2 పోస్టులకు 24 నుంచి 34 ఏళ్లు, జేఎంజీ/ ఎస్-1 పోస్టులకు 22 నుంచి 32 ఏళ్లు, ఎస్ఎంజీ/ ఎస్-4 పోస్టులకు 33 నుంచి 43 ఏళ్లు ఉండాలి.
**జీతం:** నెలకు పోస్ట్ గ్రేడ్- జేఎంజీ/ ఎస్-1 పోస్టులకు రూ.48,480, ఎంఎంజీ/ ఎస్-2 పోస్టులకు రూ.64,820, ఎంఎంజీ/ ఎస్-3 పోస్టులకు రూ.85,920, ఎస్ఎంజీ/ ఎస్-4 పోస్టులకు రూ.1,02,300 ఉంటుంది.
**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.
**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.600, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ. 100.
**ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 11, 2025

# యూనియన్ బ్యాంక్‌లో 2691 ఖాళీలు..

ముంబైలోని యూనియన్ బ్యాంక్ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ ఖాళీల భర్తీకీ దరఖాస్తులు కోరుతోంది. ఈ ప్రకటన ద్వారా 2691 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనుంది. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 5 దరఖాస్తులకు చివరితేదీగా నిర్ణయించారు. అభ్యర్థులు నోటిఫికేషన్, పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

అప్రెంటిస్ ఖాళీలు : 2691

**రాష్ట్రాల వారిగా అప్రెంటిస్ ఖాళీలు :**
తెలంగాణ- 304
ఆంధ్రప్రదేశ్- 549
కర్ణాటక- 305
తమిళనాడు- 122
కేరళ- 118
ఒడిశా- 53
మహారాష్ట్ర- 296




ఇతర ముఖ్యమైన సమాచారం :
**అర్హత:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీలో ఉత్తీర్ణత ఉండాలి.
**వయోపరిమితి:** 2025 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి 20 నుంచి 28 ఏళ్లు ఉండాలి. రిజర్వేషన్ల ఆధారంగా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
**స్టైపెండ్:** ఎంపికైన వారికి నెలకు రూ.15,000 ఉంటుంది.
**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
**ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఈ ఖాళీలకు ఎంపిక చేయనున్నారు.
**దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 5, 2025

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల ఫలితాలు**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ 2024-25 సబ్-ఇన్స్పెక్టర్ ఇన్ ఢిల్లీ పోలీస్, CAPF పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ ఫలితాలను SSC అధికారిక వెబ్‌సైట్ www.ssc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

**ఫలితాల వివరాలు**

ఫలితాల ప్రకారం SSC CPO PET/PST 2024 రౌండ్‌లో 85,614 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్టు చేయబడ్డారు. వీరిలో మొత్తం 24,190 మంది అభ్యర్థులు తదుపరి రౌండ్‌కి అర్హత సాధించారు. ఇప్పటి వరకు అర్హత సాధించిన అభ్యర్థులలో 1,954 మంది మహిళలు, 22,236 మంది పురుషులు ఉన్నారు. 59 మంది అభ్యర్థుల ఫలితాలు విత్‌హెల్డ్‌లో ఉన్నాయి.